గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

- మన గ్రామాలను అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే..
- గ్రామపంచాయతీ సర్పంచుల ఓరి
- యంటేషన్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం...
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క

జగిత్యాల ,వుదయం:

బుధవారం జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నూకపల్లి న్యాక్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్ డబ్ల్యూ ఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మూడు విడతలుగా 385 మంది సర్పంచ్ లకు శిక్షణ అందిస్తున్నామని ఈ నెల 19 నుండి 23 వరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మొదటి విడుత 122 సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇక్కడికి ఆహ్వానించినందుకు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు అభినందనలు తెలిపారు గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఆశలు ఆశయాలు లక్ష్యాలు పెట్టుకొని ఎదురైన ఇబ్బందులను తట్టుకొని ప్రజల చేత ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు గుర్తించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు మనం శాశ్వతం కాదు మన పదవులు శాశ్వతం కాదు కానీ మనం చేసే పనులు ఎప్పటికీ శాశ్వతం అని ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని తెలిపారు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచాలంటే పాలనాపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకోవచ్చనన్నారు మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే మన గ్రామానికి మంచి పని చేస్తే గ్రామ ప్రజలు మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు మన పేరు గ్రామంలో చిర స్థాయిలో నిలిచి పోయే విధంగా అహర్నిశలు పని చేయాలి సర్పంచులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు గ్రామంలో నిరుపేదలను గుర్తించాలని వారికి ప్రభుత్వం ద్వారా లబ్ది అందేలా చూడాలని బాల్య వివాహాలపై అవగాహనా కల్పించాలని యువతకు నైపుణ్య శిక్షణ అవకాశాలు అందేలా చూడాలని గ్రామ ప్రథమ పౌరులు గా మీరు అన్ని వర్గాల అభివృద్ధి కి మరియు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయితీలకు 277 కోట్లు మంజూరు చేసిందని గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వ నిధులు 2000 కోట్లు త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు వచ్చిన నిధులను గ్రామంలో ప్రాధాన్యత ప్రకారం గ్రామ సభలో తీసుకున్న తీర్మానాల ప్రకారం ప్రజా ఉపయోగ పనులను గుర్తించి వాటికోసం వినియోగించాలని తెలిపారు గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన మీరు పంచాయితీ కార్యదర్శులను అలాగే ఇతర అధికారులను

ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని సుపరిపాలన అందించాలని మీ గ్రామాలను ఆయా గ్రామాలని ఆదర్శవంతమైన గ్రామాలుగా ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు కేరళ రాష్ట్ర గ్రామాలను ఆదర్శంగా తీసుకుని మీరు కష్ట పడి పని చేసి మీ గ్రామాలను అభివృద్ధి లో ముందంజ లో ఉంచి ఉత్తమ గ్రామాలుగా అవార్డులు సాధించే విధంగా కృషి చేసి దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలని అలాగే జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచే విధంగా మీరంత కష్టపడి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జెడ్పీ సిఈఓ గౌతం రెడ్డి డిఆర్డిఓ రఘువరన్ డిప్యూటీ సిఈవో పి నరేష్ జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్ డి డబ్ల్యూ ఓ బి నరేష్ పంచాయతీ రాజ్ ఈఈ లక్ష్మణ్ రావు శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ ఎంపిడివో లు ఎంపివో లు టివోటి లు సంబంధిత అధికారులు డిపివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సిపిఎం అభ్యర్థిగా బండ్ల స్వామి విజయం కోసం కదలండి

నేత ఎల్లయ్య పిలుపు

గజ్వేల్,వుదయం:

గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డుల్లో పోటీ చేస్తోందని, అందులో భాగంగా 12వ వార్డు అభ్యర్థిగా బండ్ల స్వామిని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రకటించారు. ఇళ్ల స్థలాలు, మున్సిపల్ సమస్యలు మరియు మల్లన్న సాగర్ బాధితుల నష్ట పరిహారం కోసం సిపిఎం రాజీలేని పోరాటాలు చేసిందని, ఈ క్రమంలో నాయకులు 14 రోజులపాటు జైలు శిక్షను కూడా అనుభవించారని గుర్తు చేశారు. గత 25 ఏళ్లుగా కార్మికుడిగానే ఉంటూ పేదల పక్షాన నిలుస్తున్న బండ్ల స్వామిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజల తరపున పోరాడే గొంతుకను గెలిపించండి.. 12వ వార్డు సిపిఎం అభ్యర్థి బండ్ల స్వామిని భారీ మెజారిటీతో విజయవంతం చేయండి!

సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు

–అమ్మవార్ల కృపాకటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలి

–మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ

రామకృష్ణాపూర్, వుదయం:

సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల కృపకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ఆకాంక్షించారు. బుధవారం మందమర్రి ఏరియాలోని ఆర్కే వన్ ఏ గని వద్ద సింగరేణి ఆధ్వర్యంలో ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి బోనాలు సమర్పించారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లికి మొక్కలు చెల్లించారు.అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలు పుర ప్రముఖుల సహాయ సహకారాలతో ఇంత గొప్పగా జాతర జరుపుకోవడం శుభసూచకమని అన్నారు. మందమర్రి ఏరియా పరిసర ప్రాంత ప్రజలు ఉద్యోగులు జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. సుమారు 30 సంవత్సరాలుగా జాతరను సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పటిష్ట పోలీస్ బందోబస్తు సైతం ఉంటుందని అన్నారు .సాంస్కృతిక కార్యక్రమాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీలు సలేంద్ర సత్యనారాయణ, అక్బర్ అలీ, కేకే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతీ ఝా, పర్సనల్ డిజిఎం అశోక్, కిరణ్ కుమార్ ప్రసాద్ ,సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ ,రవి యూనియన్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతాం: కలెక్టర్

గద్వాల , వుదయం:

ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ అలవర్చుకొని, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. పిఎం శ్రీ స్కూల్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మల్దకల్ జడ్పిహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థినిలు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్ల్స్ చైల్డ్ ఇంట్రక్షన్ విత్ రోల్ మోడల్ గా జిల్లా కలెక్టర్ తో సమావేశమై ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు కలెక్టర్ కావడానికి రోల్ మోడల్, ప్రిపరేషన్, తదితర అంశాలపై మాట్లాడారు. కలెక్టర్ సంతోష్ స్పందిస్తూ తాను ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడే మైసూర్లో వివిధ సందర్భాల్లో జరిగిన కార్యక్రమాల్లో అప్పటి

కలెక్టర్ పాల్గొనగా ఆయనకు అందరూ ఇస్తున్న గౌరవం, విలువ చూడడం జరిగిందని దాంతో సివిల్స్ సాధించే దిశగా సాధన మొదలుపెట్టానన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే కలెక్టర్ కావడం వలన ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, తదితర ఉద్యోగాలు చేసేవారు తమ పరిధిలో ఉద్యోగానికి న్యాయం చేస్తారని, జిల్లా కలెక్టర్ అన్ని శాఖల్లో సంబంధిత అధికారులు మెరుగైన పనితీరు కనబరిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. తాను రెండుసార్లు సివిల్స్ సాధించడంలో విఫలమైనప్పటికీ తన తల్లిదండ్రులు, సోదరుడి ప్రోత్సాహంతో మూడో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఏ ఉద్యోగం సాధించాలన్న ఇప్పటి నుంచే పత్రికలు చదువుతూ కరెంట్ అఫైర్స్ పై పట్టు సాధించాలని, అలాగే సంబంధిత ఉద్యోగానికి అవసరమైన సబ్జెక్టులపై పూర్తి అవగాహన అవసరమన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు టైం టేబుల్ ప్రకారం ఏకాగ్రతతో ఆయా సబ్జెక్టులు సాధన చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ముఖ్యమని, కొంత సమయాన్ని వారితో గడిపేందుకు కేటాయించాలన్నారు. తాను తరచూ పాఠశాలలు సందర్శించినప్పుడు విద్యార్థులు పాఠాలను అర్థం చేసుకొని చదవాలని సూచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి సమాజంలో మంచి మార్పు రావడానికి తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థినిలు కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, నాగేశ్వర రావు, లోకేశ్వరి, సుజాత, పద్మ, మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకట గోపాల్ బాధ్యతల స్వీకారం



గజ్వేల్, ,వుదయం:

గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకట గోపాల్ నియమితులయ్యారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ లో పనిచేస్తున్న ఆయనను, ఎన్నికల బదిలీల ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందుకున్న ఆయన వెంటనే గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

బాల్య వివాహాల నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సు

గద్వాల ,వుదయం:

జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో "బాల్ వివాహ్ ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా గుంటిపల్లి గ్రామం మండల ప్రాథమికోన్నత పాఠశాలలో, న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల నిషేధ చట్టం–2006 ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని వివరించారు.అలాగే ఆయన పోక్సో చట్టం (లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం–2012) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, దుర్వినియోగాలు తీవ్రమైన నేరాలని, వాటికి కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. బాధితులకు న్యాయ సేవల సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం, కౌన్సెలింగ్ మరియు రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, స్వీయ నియంత్రణ, పరస్పర గౌరవం ఎంతో అవసరమని, చట్ట అవగాహనతో పాటు మంచి నడవడిక ఉండాలని ఆయన సూచించారు.

యువత మంచి మార్గంలో నడిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రావు, పారా లీగల్ వాలంటీర్ గిరిబాబు, అధ్యాపకులు,

విద్యార్థులు పాల్గొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని పిలుపునిచ్చారు.

మహిళా సర్పంచులు స్వతంత్రంగా పనిచేయాలి :కలెక్టర్ విజయేంది రా బోయ

మహబూబ్ నగర్ ,వుదయం :

మహిళా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ బడ్జెట్‌ను పారదర్శకంగా, సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం బండమిదిపల్లి దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రము లో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు ఉద్దేశించి అన్నారు.మహమ్మదాబాద్, గండీడ్ , హాన్వాడ , మహబూబ్ నగర్ రూరల్ మండలాలకు చెందిన నూతన సర్పంచులకు జనవరి 19 నుంచి 23 వరకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది.సర్పంచుల విధులు, బాధ్యతలపై కలెక్టర్ వివరంగా చర్చిస్తూ, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం–1993, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు కల్పించిన అధికారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అందుకే సర్పంచులకు అందించిన మార్గదర్శక పుస్తకం, నియమావళిని తప్పనిసరిగా చదివి చట్టాలు, నిబంధనలు, విధానాలపై స్పష్టత తెచ్చుకోవాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలో గ్రామ సభ అత్యంత ముఖ్యమైన వ్యవస్థ అని పేర్కొంటూ, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. గ్రామ సభల్లో పేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.గ్రామాభివృద్ధిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సర్పంచులకు సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, హరితహారం అంశాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద పనులకు

ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకం కింద గ్రామ సంఘాల భవనాలు (వి ఓ భవనాలు), అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు గ్రామంలోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సర్పంచులదేనని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని కలెక్టర్ హెచ్చరించారు.మహిళా సర్పంచులు ధైర్యంగా, స్వతంత్రంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని,

బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా చేసి ఆదాయం–వ్యయాల మధ్య సమతుల్యత పాటించాలని సూచించారు.ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి పి ఓ వెంకట రెడ్డి, ట్రైనీ డి పి ఓ నిఖిల, డి ఎల్ పి ఓ రామ్ మోహన్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల బరిలో తెలంగాణ జాగృతి కొట్టాల

గజ్వేల్, వుదయం :

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను వేధించిన వారికి, అందుకు సహకరించిన నేతలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను చైతన్యం చేస్తూ, చీకటి ఒప్పందాలతో నడుస్తున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను కనుమరుగు చేయడమే లక్ష్యంగా త్వరలోనే కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు ప్రకటించారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన లక్షల కోట్ల అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు జరిపి, ఆ సొమ్మును వెలికితీయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని వారిని కాపాడుతోందని విమర్శించిన ఆయన, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : కలెక్టర్

మహబూబ్ నగర్,వుదయం :

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సంబంధించి మహబూబ్ నగర్ ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు సభకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ మాసోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం, అతివేగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని సూచించారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా 36 మంది ఆక్సిడెంట్ ఫ్రీ ఆర్ టి సి డ్రైవర్లను కలెక్టర్ సన్మానించారు. పిల్లలకు రోడ్డు భద్రత అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పురస్కారాలు అందించారు. నెలరోజుల పాటు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్, ఆర్టీసీ అధికారులు కలిసి చేపట్టిన అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు విజయవంతంగా సాగాయని అన్నారు. అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.ముగింపు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రత్నం, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుషో షా ఖాన్, ఆర్ టి ఓ రఘు కుమార్, ఆర్ టి సి రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తన ప్రేయసిని బెదిరించేందుకు ఒక వ్యక్తి ఉరి నాటకం..

నిజంగానే ఉరి బిగుసుకుని, వీడియో కాల్ లోనే మృత్యువ డిలోకి .. ప్రియుడు మరణించడంతో వేదన చెందిన ఆ యువతి కూడా ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య

చిత్రకూట్ ప్రేయసిని బెదిరించేందుకు ఒక వ్యక్తి ఉరి వేసుకుంటున్నట్లు ఆడిన నాటకం.. అతడితోపాటు ప్రేయసి ప్రాణం కూడా తీసింది. ఈ ఘటనలో ఇద్దరూ వేర్వేరు ప్రదేశాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఒకరు మధ్య ప్రదేశ్ లో ప్రాణాలు కోల్పోతే, ఇంకొకరు రాజస్థాన్ లో ఆత్మహత్య చేసుకున్నారు.మృతుల పేర్లు బయటకు రానప్పటికీ.. పోలీసుల కథనం ప్రకారం.. మధ్య ప్రదేశ్ లోని చిత్రకూట్ కు చెందిన ఒక వ్యక్తి, రాజస్థాన్ లోని జైపూర్ కు చెందిన అమ్మాయితో కొంతకాలం నుంచి రిలేషన్లో ఉన్నాడు. ఇరువురి కుటుంబాలు వారి పెళ్లికి కూడా అంగీకరించాయి. త్వరలో వారి పెళ్లి జరగాల్సి ఉంది. అయితే, ఏమైందో తెలియదు కానీ.. ఇద్దరి మధ్య విబేధాలు తలెత్తాయి. ఇదే సమయంలో ఇద్దరూ తమ సొంతూళ్లలో ఉంటున్నారు. తాజాగా వీడియో కాల్ చేసుకుని, ఒకరితో ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఈ ఘటన సందర్భంగా ఆవేశానికి లోనైన యువకుడు ఆమెను బెదిరిం

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

అందోల్ , వుదయం :

ప్రోహిబిషన్,ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు,ఎ ఈఎస్ మెదక్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పర్యవేక్షణలో విశ్వసనీయ సమాచారం ఆధారంగా మెదక్ జిల్లా రేగోడు మండలంలోని తాటిపల్లి గ్రామంలో బుధవారం మెదక్ జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తాటిపల్లి కమాన్ వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలునిర్వహిస్తుండంగా ఇద్దరు వ్యక్తులు ఫ్యాషన్ బైకు పైన గంజాయి రవాణా చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. నిందితుల వద్ద నుండి 985 గ్రాముల ఎండు గంజాయి మత్తుపదార్థాలు,వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ బి. గాంధీ నాయక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కమల్ల విఠల్ రావు ,శ్యామ్ రావు రఘునాథరావు వీరి వద్ద నుండి సుమారు దాని విలువ మొత్తం 1,00,000/– విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసులో పై ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా రేగోడు మండలంలోని

టి.లింగంపల్లి గ్రామానికి చెందిన ప్రాంతవాసులు. వీరు తాటిపల్లి కమాన్ దగ్గర వేరే వ్యక్తులకు అమ్మడానికి వెళ్తుండగా అధికారులు పట్టుకున్నారు. గంజాయి రవాణా మరియు అమ్మటం కొనటం ఎన్ డి పి ఎస్ చట్టం 1985 ప్రకారం నేరమని వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ బి.యాదయ్య ,హెడ్ కానిస్టేబుల్ ఎండీ. అలీం,కానిస్టేబుల్ ఎం. గోపాల్ ,కానిస్టేబుల్ పి. అనిల్, కానిస్టేబుల్ కే.ఉమా,కానిస్టేబుల్ డి.వివేక్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్



గడ్డపోతారం వుదయం:

మున్సిపాలిటీలోనీ ఎన్నికలవేళ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గడ్డపోతారం మాజీ ఉపసర్పంచ్ బైండ్ల లక్ష్మయ్య, గ్రామ బిఆర్ఎస్ పార్ట

ఎంజిఎన్ఆర్ఈజిఏ పునరుద్ధరణకు డిమాండ్

గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం..

పరకాల వుదయం:

పని చేసే రాజ్యాంగ హక్కుకు మద్దతు ప్రకటిస్తూ నర్సక్కపల్లి గ్రామ సభ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఏ)ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పని కోరిన వెంటనే పని కల్పించే చట్టబద్ధమైన హామీని అమలు చేయాలని, సంవత్సరంలో ఏ సమయంలో నైనా పని కోరే హక్కు గ్రామీణ ప్రజలకు ఉండాలని ఆయన అన్నారు. ఎంజిఎన్ఆర్ఈజిఏ దేశవ్యాప్త స్వభావాన్ని కొనసాగిస్తూ, పనుల ఎంపిక, ప్రణాళిక బాధ్యతలను గ్రామ పంచాయతీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఉపాధి కల్పించకుండా కాంట్రాక్టర్ పద్ధతిని అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. దీనిని మూకుమ్మడిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, వార్డు సభ్యులు నాగుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బుర్ర సురేందర్ గౌడ్, ముంజ రమా, సదయ్య, రఘు, శ్రీనివాస్, భద్ర, మల్లమ్మ, ప్రత్యూషతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం..చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే

పరకాల వుదయం:

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం పరకాల పట్టణంలోని4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ,"ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయం. బిఆర్ఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నాయకత్వ లోపాలు, స్థానిక సమస్యలపై నిర్లక్ష్య వైఖరి కారణంగానే పార్టీని వీడుతున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలోఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పేటలో కలిసికట్టుగా కమలం జెండా ఎగరవేయాలి

బిజెపి శ్రేణులకు రాష్ట్ర నేత నామాజీ పిలుపు

నారాయణపేట, వుదయం

మున్సిపల్ ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పని చేసి నారాయ ణ పేట మున్సిపాలిటీ పై కమలం జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్య యాదవ్ గెస్ట్ హౌస్ లో జరిగిన పుర ఎన్ని కల సన్నాహక సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా నాగురావు నామాజీ పాల్గొని మాట్లాడు తూ పురపాలక సంఘం ఎన్నికల్లో కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి భార తీయ జనతా పార్టీ జెండా ఎగుర వేయాలని అన్నారు.టికెట్ ఎవరికి వచ్చిన మిగతా వారంతా తామే అభ్యర్థులమని బావించి బిజెపి గెలుపు కోసం పట్టుదలతో కృషి చేయాలని కోరారు.అభ్యర్థులను వార్డు మెంబర్లుగా మున్సిపల్ చైర్మన్ గెలిపిస్తే అభివృద్ధికి అడుగులు వేసినట్టు ఉంటుం దని అన్నారు.ప్రజలు చాలా శ్రద్ధగా ప్రధాని నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షింపబడి ఓటు వేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని అన్నారు.అందరూ కలిసి పనిచేసే వారి వారి ఆశీర్వాదాలు తీసుకొని పురపాలక సంఘ సభ్యులుగా చైర్మన్ గెలిచి రావాలని పిలుపు నిచ్చారు. గతంలో జరిగిన కొన్ని పొర పాట్లు ఈ ఎన్నికల్లో జరగ కుండా చూడాలని అన్నారు.

ప్రతి వార్డులో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రధాని ఎంపీ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నిధులను మీ మీ వార్డులలో వరదలుగా పారి అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమావేశంలో పురపాలక సంఘాల ఇంఛార్జి కొత్త కాపు రతన్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతర ఏర్పాట్లు

పరకాల వుదయం ప్రతినిధి

కంటాత్మకూర్ మినీ మేడారం శ్రీ సమ్మక్క –సారక్క గద్దెల వద్దకు పూజారులు కుంకుమ –పసుపు తో అమ్మవార్లను స్వాగతిస్తూ జాతర ఏర్పాట్లు ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కోంగంటి తిరుపతి తెలిపారు. జాతర కమిటీ చైర్మన్ మండ ధనుజయ,పూజారులు, గ్రామస్తులు మహిళాలు పాల్గొన్నారు.

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం

పరకాల వుదయం ప్రతినిధి

మాఘశుద్ధ తదియ బుధవారం రోజున శ్రీ భక్త మార్కండేయ మహర్షి పుట్టిన రోజు సందర్భంగా హన్మకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలో పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి ఆలయంలోమహా మృత్యుంజయ యాగాన్ని చెయడం జరిగింది. మరియు మహా అన్న దానం కార్యక్రమం చేయడం జరిగింది. గ్రామంలోని పద్మశాలి కులస్తులు ఉదయం నుంచి మార్కండేయ మహర్షి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఉదయం: 6:0 గంటల నుంచి 8:00 గంటల వరకు వావిలాల రాజసమ్మయ్య స్వామి వారికి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు మెండు కృష్ణమూర్తి ఉదయం 9:00 గంటలకు జెండా ఆవిష్కరించారు. 10:00 గంటలకు మార్కండేయ మృత్యుంజయ యాగాన్ని చెయడం జరిగింది. ఈ యాగంలో పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి–స్వరూప దంపతులు మరియు పెగడ ధనుంజయ దంపతులు, మోతె సధర్శన్ దంపతులు, బుడుగు సదానందం దంపతులు మరియు కాంబత్తుల లావణ్య –సదానందం దంపతులు యాగాంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమా –శ్రీనివాస్ మరియు నడికూడ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాదె శంకరయ్య, కార్యదర్శి పాశికంటి రమేష్ మరియు పరకాల పద్మశాలి ట్రస్ట్ భవన్ అధ్యక్షులు డాక్టర్ మంత్రి కాశయ్య దంపతులు మరియు కార్యదర్శి చిదురాల దేవేందర్, మాజీ కౌన్సిలర్ పొరండ్ల సంతోష్, సీనియర్ పాత్రికేయులు మెండు రవిందర్ మరియు డాక్టర్ చెనుమల్ల వెంకటరత్నం మరియు పరకాల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, ట్రస్ట్ భవన్ డైరెక్టర్స్ హాజరైనారు.

హాజరైన ముఖ్య అతిథులకు నూలు వస్త్రాంతో సన్మానించిన మోతె రఘుపతి కాంత్తుల సాంబయ్య,మేర్గు సంతోష్, బూర సారంగపాణి,దాసరి వెంకట నారాయణ, మేర్గు నాగరాజు, మంత్రి శ్రీనివాస్, మేర్గు కృష్ణ, కాంబత్తుల శ్రీనివాస్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి..జిల్లా కలెక్టర్

నారాయణపేట వుదయం

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు తగిన మందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం పై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల టార్గెట్ గురించి మండలాల వారీగా వివరాలను హౌసింగ్ ఏ. ఈ లను అడిగి తెలుసుకున్న కలెక్టర్ గడువులోపు నిర్మాణాలను పూర్తి చేయించే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతగా ఉండి నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. నిర్మాణాలు పూర్తయితే వచ్చే సంవత్సరానికి మళ్ళీ ఇండ్ల నిర్మాణాల టార్గెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో మన జిల్లా ఇది వరకు రాష్ట్రంలో నే ముందు వరసలో ఉన్నదని కానీ ఇప్పుడు నిర్మాణాలు తగ్గడంతో వెనక బడిందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలోని 13 మండలాలకు ఇదివరకు 5 మంది మాత్రమే హౌసింగ్ ఏ. ఈ లు ఉండేవారిని, ఇప్పుడు కొత్తగా మరి కొందరు ఏ. ఈ.లు జిల్లాకు వచ్చి విధుల్లో చేరారని చెప్పారు. ఏ. ఈ. లు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని గ్రామాల వారీగా ఇండ్ల నిర్మాణాల లక్ష్యాన్ని సాధించాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. వేసవి సమీపిస్తున్నందున ఉపాధి హామీ పథకం లక్ష్య సాధనకు తగిన ప్రణాళిక ను రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అమలు కూడా జిల్లా ఆశాజనకంగా లేదని, ఉపాధి పనుల్లో వేగం పెంచాలని మండలాల వారీగా పనుల వివరాలపై డీఆర్డీఓ మొగులప్ప తో సుదీర్ఘంగా చర్చించారు. చివరగా విద్యా శాఖ కు సంబంధించిన ఉల్లాస్ పథకం అమలు తీరు గురించి డీఈఓ గోవిందరాజులుని అడిగి తెలుసుకున్న కలెక్టర్ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులైన వారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం, కీలక జీవిత నైపుణ్యాలు (ఆర్థిక, డిజిటల్, చట్టపరమైన, ఆరోగ్య సంరక్షణ), వృత్తి నైపుణ్యాలు కొనసాగింపు విద్యతో సాధికారత కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డిఆర్డిఓ మొగులప్ప, ఎంపీడీవోలు, డీ పీ ఎం లు, ఏ పీ ఎం లు, హౌసింగ్ ఏ.ఈ.లు పాల్గొన్నారు.

జిల్లాలో విస్తృతంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

గద్వాల వుదయం

తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం జోగులాంబ గద్వాల జిల్లాలో విస్తృతంగా కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆలోచనతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమం, ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రజల మధ్యకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర రోడ్డు భద్రత, హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్టు ఆవశ్యకత, రాంగ్ రోడ్ డ్రైవింగ్ వల్ల జరిగే నష్టాలు, రేష్ డ్రైవింగ్ వల్ల కుటుంబాలకు జరిగే నష్టాలు, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతను సమర్థవంతంగా అమలులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని పోలీస్ అధికారులు వారి వారి పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గరకు వెళ్లి అక్కడ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందితోపాటు అక్కడికి వారి పనుల నిమిత్తం వచ్చిన స్థానిక ప్రజలకు కూడా అరైవ్ అలైవ్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ "నేటి ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యమే. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, సీట్బెల్ట్ను పట్టించుకోకపోవడం, అధిక వేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఇవన్నీ ప్రాణాలతో చెలగాటమే" అని స్పష్టం చేశారు. ప్రతి ప్రయాణం క్షేమంగా ముగియాలంటే బాధ్యతాయుత ప్రవర్తనే ముఖ్య మార్గమని తెలిపారు. హెల్మెట్, సీట్బెల్ట్ వాహన నియమాలు కేవలం నిబంధనలు కాదని, అవి ప్రాణ రక్షకాలు అని అన్నారు. మరి ముఖ్యం గామైనర్ డ్రైవింగ్ను అరికట్టడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో వాహనాల పార్కింగ్ క్రమశిక్షణ గురించి వారికి తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని 'నో హెల్మెట్ నో ఎంట్రీ' అని నినాదాలు ఇచ్చారు.అదేవిధంగా నో హెల్మెట్ నో ఎంట్రీని అమలు పరచాలని పోలీసు అధికారులు ఆయా కార్యాలయాల అధికారులను కోరారు.ప్రభుత్వ వాహనాలను నడుపుతున్న వారు సురక్షితంగా డ్రైవింగ్ చెయ్యాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, క్రమశిక్షణతో కూడిన పార్కింగ్ లవర్చుకోవాలని తెలిపారు. 'Arrive Alive' అనేది ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి మనసులో మార్పు తీసుకురావాల్సిన ఉద్యమమని పోలీసులు అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ నిబంధనల అమలు పోలీసులకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందని అధికారులు తెలిపారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు రెండో రోజు విశేష స్పందన

సంగారెడ్డి, కొల్లూరు :

కొల్లూరు క్యాంపస్లోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో జనవరి 19 నుండి 23 వరకు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్–2026 రెండో రోజు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. రెండో రోజు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, సింపోజియం /చర్చా వేదికలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్లో ఏర్పాటు చేసిన స్టాళ్లు వినూత్న ఆలోచనలతో, శాస్త్రీయ దృష్టి కోణ ంతోరూపొందించ బ డ్డాయ ని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన నికితా నాయక్ తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆవిష్కరణల ప్రతిభకు ఈ ఫెయిర్ అద్భుత వేదికగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. రెండో రోజున తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 18 వేలకు పైగా విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సైన్స్ ఫెయిర్ స్టాళ్లను సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలు, నమూనాలు, ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంచుకున్నారు.కోడి వ్యర్థాలను (చికెన్ వ్యస్ట్) ఉపయోగించి చేపలకు ఆహారంగా మార్చే వ్యవసాయ విధానాన్ని, ఆపై చేపల వ్యర్థాలను నైట్రిఫికేషన్ ప్రక్రియ ద్వారా మొక్కలకు ఆహారంగా మార్చే విధానాన్ని సీఎమ్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్కు చెందిన దీక్షిత వివరించారు. ఈ ప్రాజెక్ట్ సస్టైనబుల్ అగ్రికల్చర్కు చక్కటి ఉదాహరణగా నిలిచింది.అలాగే అగ్రి రోబోట్, ఇంటిగ్రేటెడ్ సస్టైనబుల్ అగ్రికల్చర్, లూనార్ ఫార్మింగ్, ఎక్స్ప్లోరర్ రోవర్ వంటి ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పటాన్చెరు కు చెందిన హెచ్. అర్చనా మాట్లాడుతూ, ఇంతటి అద్భుతమైన,విద్యాపరమైన ప్రయోగాలను చూడడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని, తన స్వంత ప్రయోగాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన జ్ఞానం ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పొందానని తెలిపారు. రోజంతా సైన్స్ ఫెయిర్ ప్రాంగణంలో సందర్శకుల రద్దీ కొనసాగింది. తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్లు పిల్లల్లో జిజ్ఞాసను రేకెత్తించి, తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ ప్రపంచంతో అనుసంధానం చేస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు

అలంపూర్ వుదయం

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదు, కాంగ్రెస్ దుర్మార్గమైన పాలన అని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే శ్రీ విజయుడు హాజరుకానుండగా, ముందస్తుగానే కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా ఉండేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే విజయుడు స్వయంగా పోలీస్ స్టేషన్కు చేరుకొని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ మా బీఆర్ఎస్ కార్యకర్తలను ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు. కాంగ్రెస్ పై ప్రేమ: కాంగ్రెస్పై ప్రేమ ఉంటే వారిని లక్ష్యంగా చేసుకోవచ్చు, మా కార్యకర్తలు లేనిదే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే ప్రసక్తి లేదు. ఇప్పటికైనా పోలీసులు కాంగ్రెస్కు కాకుండా ప్రజలకు సానుకూలంగా ఉండాలి.

మన్యంకొండ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి.. జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ వుదయం

జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీ లక్షి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.మంగళవారం శ్రీ లక్షి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్షి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షించారు బ్రహ్మోత్సవాల సందర్భంగాఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లు పై వివరించారు.బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నందున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం, శని, ఆదివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆర్ అండ్ బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన,దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండేటట్టు చూడాలని అన్నారు. మత్స్య శాఖ అధికారులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియమించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనంఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండ పైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి.,దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.బస్సుల పార్కింగ్ కు,ట్రాఫిక్ నియంత్రణ కు ఆ ర్. టి. సి, పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు.త్రాగు నీరు,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రత కు కావలసిన సిబ్బందిని నియమించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు, పంచాయతీ ఎం.పి.ఓ.లు, పంచాయతీ సిబ్బంది తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డి.పి.ఓ తెలిపారు. దుకాణాల యజమానులు షాపు లు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు. చేయాలని,షాప్ ల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలన నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.

అధికారులు రహదారి భద్రతపై ప్రజలకు ఆదర్శంగా నిలవాలి..జిల్లా కలెక్టర్

గద్వాల వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన చేరుకోండి (arrive), జీవించండి(alive) అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పి శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ అధికారులు ప్రతి నిత్యం తమ కార్యాలయాలకు ద్విచక్ర వాహనాలు, కార్లలో వస్తుంటారు. కాబట్టి తాము తప్పకుండా రహదారి నియమాలను పాటించాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ రహదారులు నిర్మించేటప్పుడు నాణ్యతతో పాటు, రోడ్డు భద్రత ఉండేలా డిజైన్ చేసే విషయంలో అధికారులు నిబంధనలను పాటించాలని, అలాంటప్పుడే వాహనదార

తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ విజయేంది రా బోయ

మహబూబ్ నగర్,వుదయం :

వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలి ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు ఇచ్చారు.రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలు, హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా తాగునీటి డిమాండ్-సరఫరా వివరాలు, ఎదురవుతున్న సమస్యలపై నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ మరమ్మతులు, పంప్‌సెట్‌ల పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల మరమ్మతులు, టెయిల్ ఎండ్ హాబిటేషన్లలో అవసరమైతే స్థానిక బోరు బావుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టి వేసవి ప్రారంభానికి ముందు ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా వాహనాలు నడపవద్దు

పాపన్నపేట,వుదయం :

చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం పాపన్నపేట లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రజలకు రహదారి నియమాలను ఎస్ఐ వివరించారు. మద్యం సేవించి,వేగంగా,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు.తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏఎస్ఐ తుక్కయ్య ఉన్నారు.

మార్కండేయ మహర్షి జయంతోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహణ

సంగారెడ్డి జిల్లా.అమీన్పూర్:

అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా జయంతోత్సవ కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ గౌరవ అధ్యక్షులు కోకల శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు మాకం మల్లేష్ గార్ల నేతృత్వంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముందుగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవ స్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో శ్రీ భావన ఋషి పద్మశాలి భవనం నందు శ్రీ శ్రీ మార్కండేయ మహర్షి జయంతోత్సవ కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ,"నాది - నేను" అనే భావన లేకుండా పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పద్మశాలీయులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కోరారు.రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో పద్మశాలీయులు ముందుకు రావాలని, వారిని భారీ మెజారిటీతో గెలిపించుకునే విధంగా సంఘంగా బలంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట్ల యెల్లప్ప, ముఖ్య సలహాదారులు గోనె లింగం, మాజీ అధ్యక్షులు మసుర ఆగమయ్య, ఉపాధ్యక్షులు బామిని జోగినాథ్, బత్తుల కనకారావు, సంబారి నాగరాజు, ముంద్రాతి సురేష్, జిట్టె ఆనంద్, బెలూరి రాజ్ కుమార్, వనం రమేష్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.అలాగే యువజన సంఘం మాజీ అధ్యక్షులు భోగ రఘు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రశేఖర్తో పాటు పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వ్యర్థాల నిర్వహణకు ఐటీసీ అవార్డు

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు నియోజకవర్గం,రుద్రారం,వు దయం:

వ్యర్థాల నుంచి సంపద (శ్రేయస్సు)ను సృష్టిస్తున్న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని బుధవారం ఐఐటీ వావ్ (WOW) అవార్డుతో సత్కరించింది. కాగితపు వ్యర్థాల పునర్వినియోగం, స్థిరమైన ప్రాంగణ పద్ధతులు, గీతం అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ కు అనుగుణంగా, వనరుల విభజన, పునర్వినియోగంలో రాణించిన పాఠశాలలు, సంస్థలకు హైదరాబాదులోని ఐటీసీ వావ్ ఈ అవార్డులను ప్రదానం చేసింది.బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణను మరింత ముందుకు తీసుకెళ్లడంలో గీతం సిబ్బంది సామూహిక ప్రయత్నాలకు ప్రోత్సహించేందుకు గాను ఇచ్చిన ఈ అవార్డును విద్యార్థి ప్రతినిధులతో కలిసి, గీతం ఆతిథ్య బృందం అందుకుంది. ఈ చొరవలో భాగంగా, గీతం హైదరాబాదు 20,975 కిలోల కాగితపు వ్యర్థాలను ఐటీసీవావ్ యొక్క జాతీయ రీసైక్లింగ్ కార్యక్రమానికి అందించింది. దీని ఫలితంగా 202526 సంవత్సరంలో నీరు, శక్తి, భూమి గణనీయంగా ఆదా అవడంతో పాటు చెప్పుకోదగ్గ రీతిలో కార్బన్ ఉద్గారాలను కూడా తగ్గించినట్లు ఐటీసీ అందజేసిన ప్రశంసా పత్రంలో పేర్కొంది.ఈ గుర్తింపు, ప్రాంగణంలో స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్న ప్రతి విద్యార్థికి, ప్రతి ఒక్క బృంద సభ్యుడికి చెందుతుందని ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. గీతంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు, వావ్ వంటి కార్యక్రమాలు అమలుకు మించి ఉమ్మడి సంస్కృతిగా మారతాయన్నారు. రాబోయే సంవత్సరాలలో ఈ చొరవను మరింత ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యంగా అంబిక పేర్కొన్నారు.గీతం హైదరాబాదు విద్యార్థులు, సిబ్బంది చెప్పుకోదగ్గ పరిమాణంలో, ప్రభావం ఆధారిత స్థిరత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా పర్యావరణ నిర్వహణ పట్ల తన నిబద్ధతను గీతం చాటుకుంటోంది.

అంతర్జాతీయ సదస్సులో గీతం వాణి

ప్రతిష్టాత్మక సదస్సులో కీలకోపన్యాసం చేసిన సీఎస్ఈ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం,రుద్రారం,వుదయం:

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని సీఎస్ఈ విభాగం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్స్ లో స్మార్ట్ ట్రెండ్స్ (స్మార్ట్ కామ్2026) పదో అంతర్జాతీయ సమావేశం ప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేశారు. సమకాలీన పరిశోధన దిశ, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ల డొమైన్ లలో ఇటీవలి సాంకేతిక పురోగతిపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆమె ప్రసంగం సదస్యుల మన్ననలను పొందింది.పూణే (మహారాష్ట్ర)లోని క్రౌన్ ప్లాజా సిటీ సెంటర్ లో హైబ్రిడ్ విధానంలో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశంలో ప్రపంచ నలుమూలల నుంచి పలువురు ప్రొఫెసర్లు, నిపుణులు పాల్గొంటున్నారు. గ్లోబల్ నాలెడ్జ్ రీసెర్చ్ ఫౌండేషన్ (జీకేఆర్ఎఫ్), జీ.ఆర్. స్కాలస్టిక్ ఎల్ఎల్ పీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు నాలెడ్జ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జాతీయ ఛాంబర్ పార్టనర్ గా, స్ప్రింగర్ పబ్లికేషన్ పార్టనర్ గా వ్యవహరిస్తున్నాయి.అత్యాధునిక పరిశోధన, ఇన్నోవేషన్, కంప్యూటర్ కమ్యూనికేషన్స్ లో ఉద్భవిస్తున్న ధోరణులపై ఈ సమావేశం దృష్టి సారించింది. పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు తమ జ్ఞానం, ఆలోచనలను ఒకరితో మరొకరు పంచుకోవడానికి ఈ సదస్సు తోడ్పడుతోంది. దాదాపు 50కి పైగా దేశాల నుంచి 400కి పైగా పరిశోధనా పత్రాలను పరిశోధకులు సమర్పించారు. డాక్టర్ ప్రీతి విశిష్ట విద్యా నైపుణ్యం, పరిశోధన నాయకత్వం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఉన్నత విద్యకు చేసిన గణనీయమైన కృషిని ఈ ప్రాతినిధ్యం ప్రతిబింబిస్తోంది.

కృష్ణమ్మ ఒడిలో వింత అలజడి

భయాందోళనలో స్థానికులు

ఆకాశం నిర్మలంగా ఉంది. గాలిలో ఎలాంటి అలజడి లేదు. కానీ కృష్ణ నది గర్భం మాత్రం అట్టుడుకుతోంది.

గద్వాల,వుదయం :

ఆకాశం నిర్మలంగా ఉంది గాలిలో ఎలాంటి అలజడి లేదు. కానీ కృష్ణ నది గర్భం మాత్రం అట్టుడుకుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేకులపల్లి గ్రామ సమీపంలో కృష్ణానది నడి భాగంలో మంగళవారం నుంచి అనూహ్య దృశ్యాలు కనిపిస్తున్నాయి. నది మధ్యలో ఒకేసారి మూడు నుంచి నాలుగు చోట్ల నీటి తెమ్మలు (బుడగలు) ఏర్పడి నీరు పైకి ఉబికి రావడం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. ఈ దృశ్యాలు చూసిన గ్రామస్తులు, ముఖ్యంగా మత్స్యకారులు హతాశులవుతున్నారు. నదిలో ఏదో ప్రమాదకర పరిణామం దాగి ఉందన్న భయంతో చేపల వేటకు వెళ్లేందుకు వెనుకాడుతున్నారు. నీటి అడుగున ఏదైనా భారీ వాహనం మునిగినప్పుడు గాలి బయటకు వస్తున్నట్లుగా ఈ ఉబికి వచ్చే నీరు కనిపిస్తోందని వారు వివరిస్తున్నారు.గతంలో ఎప్పుడూ లేని ఘటనరేకులపల్లి గ్రామ చరిత్రలో ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని గ్రామ పెద్దలు చెబుతున్నారు. తరతరాలుగా నది ఒడ్డున జీవనం సాగిస్తున్నామని, కానీ నది నడి భాగంలో ఈ విధంగా నీరు ఉబికి రావడం తాము ఎప్పుడూ చూడలేదని వయోవృద్ధులు స్పష్టం చేస్తున్నారు. ఒకేసారి అనేక ప్రాంతాల్లో ఈ పరిణామం అనుమానాలకు తావిస్తోంది. కనిపించడం

కారణాలపై ఊహాగానాలు..

ఈ వింత ఘటనపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నది అడుగున భూగర్భ పొరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయా? భూమి లోపల నిక్షిప్తమై ఉన్న సహజ వాయువులు(గ్యాస్) ఒత్తిడితో బయటకు వస్తున్నాయా? లేక నది అడుగున ఏదైనా పైపైన్ లేదా సాంకేతిక లోపం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పష్టత రాలేదు.

తరతరాలుగా ఇక్కడే ఉంటున్నాం..

ఈ ఘటనపై రేకులపల్లి గ్రామస్థులు స్పందిస్తూ.. "కృష్ణమ్మను నమ్ముకొని బతుకుతున్నాం. కానీ ఇలాంటి వింతను ఎప్పుడూ చూడలేదు. నది మధ్యలో నీళ్లు అలా ఉబికి రావడం చూస్తుంటే ఏదో కీడు జరుగుతుందేమోనని అంటున్నారు. భయమేస్తోంది

అధికారులకు గ్రామస్థుల విజ్ఞప్తి..

ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగాలంటే వెంటనే నీటి వనరుల శాఖ (ఇరిగేషన్), రెవెన్యూ, పోలీస్ అధికారులతో పాటు భూగర్భ శాస్త్ర నిపుణులు (జియాలజిస్టులు) రంగంలోకి దిగాలని గ్రామస్తులు కోరుతున్నారు. డ్రోన్ కెమెరాలు, సాంకేతిక పరికరాలతో నది నడి భాగాన్ని పరిశీలించి అసలు కారణం ఏమిటో తేల్చాలని, మత్స్యకారులు మరియు నది తీర ప్రజలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది ప్రకృతి వైపరీత్యమా? లేక భూగర్భంలో జరుగుతున్న మార్పుల ప్రభావమా? అన్నది నిపుణుల పరిశోధనలోనే తేలాల్సి ఉంది. అప్పటి వరకు నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. స్థానికులు

విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

◆ **కుటుంబాన్ని ఆదుకోవాలి**

నారాయణపేట జనవరి21 (వుదయం ప్రతినిధి):

దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామానికి చెందిన బుద్ధ పోల నారాయణ బుధవారం కరెంట్ షాక్ తో మృతి చెందారు .తన పొలం దగ్గర వరి నాటు కోసం పొలంలో అంచులు చేస్తున్న సమయంలో విద్యుత్ తీగ తగలడం వల్ల విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. పక్కనున్న రైతులు విద్యుత్ ఫీజులు తీసి విద్యుత్తు లైను నిలుపుదల చేసి రక్షించాలని ప్రయత్నించారు.కానీ అంత లోపలనే మృత్యువాత పడ్డాడు .ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా బి కె ఎస్ సహకార్యాదర్శి మున్యాన్ పల్లి మల్లికార్జున్,నాయకులు శరణమయ్యప్ప స్వామి, భారతీయ కిసాన్ సంఘ్ దామరగిద్ద మండల అధ్యక్షులు సుభాష్, మధ్యల బెడ్ జిల్లా విద్యుత్ ప్రముఖ మహిపాల్, పిడ్డంపల్లి కమిటీ సభ్యులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయారు.ఇట్టి విషయాన్ని నారాయణపేట భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ అధికారుల దృష్టికి తీసుకుపోయారు. రైతు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

◆ **జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**

గద్వాల,వు దయం:

రంజాన్ మాసంను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించు కునేందుకు వీలుగా ప్రభుత్వం తరపున అవసరమైన ఏర్పాట్లన్నీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాస రావు తో కలిసి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ మన దేశం లౌకిక వాదంతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో వారికి అవసరమైన సహకారం అందించనున్నట్లు చెప్పారు. మసీదుల వద్ద పారిశుధ్యం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తదితర మౌలిక సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ముస్లిం సోదరులు రంజాన్ మాసంను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు వీలుగా సహకరిస్తున్నామన్నారు. వారికి ఏ సమస్య ఉన్నా అధికారులు, తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని, ఈ విషయంలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మతసామరస్యం, సౌభ్రాతృత్వం విషయంలో మన జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని కొనియాడారు. పోలీసు శాఖ తరపున రంజాన్ మాసంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. అనంతరం పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని నుషిత, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, గద్వాల మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, పలు ముస్లిం సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

బిజ్వారం గ్రామంలో క్రీడలకు సీఎం కప్ తో కొత్త ఊపిరి

◆ **సర్పంచ్ శైలజ, శ్రీనివాసరెడ్డి**

గద్వాల జనవరి 21 (వుదయం ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ప్రభుత్వం క్రీడలకు సీఎం కప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని,సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడ పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ పోటీలలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో అథ్లెటిక్స్ తదితర విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అర్హులైన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి ఎంపికైన క్రీడాకారులు ఆన్లైన్ ఎన్రోల్ సెక్రటరీల ద్వారా చేసుకోవాలి. మండల స్థాయి 23 నుంచి 31 వరకు, నియోజకవర్గ స్థాయి మూడు నుంచి ఏడు వరకు, జిల్లాస్థాయి 10 నుంచి 14 వరకు, రాష్ట్ర స్థాయి 19 నుంచి 26 తేదీల వరకు నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మహేష్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, బషీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి సత్యారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు కృష్ణమూర్తి, వడ్డే గోపాల్, ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు, ఏ కృష్ణకుమారి, కే విజయభాస్కర్, జి ప్రతాప్ రెడ్డి, జీ కృష్ణయ్య, ప్రసన్నకుమార్, ఏ సతీష్ చంద్ర, శివప్రసాద్, గణేష్, రేణుక, మల్లికార్జున కుమార్, శశిధర్ కులకర్ణి, పి వేణు, రవికుమార్, వనిత, పి.టి రత్న మాల తదితరులు పాల్గొన్నారు.

టి ఎస్ టి యు విస్తృతంగా సభ్యత్వ నమోదు

అలంపూర్ జనవరి 21 (వుదయం ప్రతినిధి):

టి ఎస్ టి యు గద్వాల శాఖ ఆధ్వర్యంలో గద్వాల, మల్దకల్, అయిజ, వడ్డేపల్లి, ఉండవేల్లి, ఎర్రవల్లి మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు ఆర్.రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల నుండి వచ్చిన వినతులు పి ఆర్ సి నివెంటనే అమలు చేయాలని,పెండింగ్ లో వున్న డీఏ లువిడుదల చేయాలి. ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలని, 317 లో మిగిలిన బాధితులకు న్యాయం చేయాలని, రిటైర్డ్ అయిన వాళ్లకు తొందరగా బెన్ఫిట్స్ ఇవ్వాలని, వెంటనే డీఎస్సీని నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మురళీధర్, జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వర్ దాసు, కాలుర్ తిమ్మన దొడ్డి మండల అధ్యక్షులు కే సూర్య ప్రకాష్ పాల్గొనడం జరిగింది.

ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతోత్సవం

గద్వాల,వుదయం :

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం రాజా వీధి నందు శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో గద్వాల పట్టణ పద్మశాలి సేవా సంఘం, పట్టణ పద్మశాలి యువజన సంఘం, కుల బంధువుల ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి అభిషేకం, పూజ, అర్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ ప్రాంగణంలో పద్మశాలియ పతావిష్కరణ పట్టణ పద్మశాలి అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అక్కల కుమార్, పద్మశాలి బంధువుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ గావించారు. తదనంతరం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి పల్లకి సేవ పట్టణ పుర వీధుల గుండా భజన బృందంతో, మహిళా మణులు కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. తదుపరి పద్మశాలి మహిళా మణులచే శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి డోలారోహణము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బంధువులు, ఆలయ కమిటీ మెంబర్లు, పద్మశాలీలు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ పనుల అభివృద్ధి కి రూ. 18.70 కోట్లతో భూమి పూజ చేసిన

◆ **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

గద్వాల,వుదయం :

గద్వాల పట్టణంలోని పలు అభివృద్ధి బీ.టి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం రోడ్డు విస్తీర్ణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. రూ. 18.70 కోట్లు రూపాయలు వ్యయంతో నిధులు మంజూరు కావడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు బాలరక్షక సదన్ ముందు రోడ్డుకు పైప్ కల్వర్టు, డ్రైనేజ్, రెండవ రైల్వే గేట్ ఓలివా చర్చి ముందు డ్రైనేజీ వ్యవస్థ, బి ఆర్ అంబేద్కర్ చౌక్ లో డ్రైనేజ్, బీటీ రోడ్డు నిర్మాణానికి, ఐడిఎస్ఎంటి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి, చింతల పేట మెయిన్ రోడ్డు విస్తీర్ణం ప్రధాన రహదారి వెడల్పు భూమి పూజ చేసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా గద్వాల పట్టణ అభివృద్ధి కోసం 18.70 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగినది. దీనితో గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం చేయడం జరుగుతుంది. పట్టణంలో ప్రధాన రహదారిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనదారులకు వ్యాపారస్తులకు ఇలాంటి ఇబ్బంది కలవకుండా ఉండాలని ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి ప్రధాన రహదారులను రోడ్డు నిర్మాణంలో ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది. త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులను పూర్తిచేసి ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. అదే విధంగా భవిష్యత్తులో గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులకి గద్వాల పట్టణ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం డిజిటల్ ప్యానెల్స్ టీవీ తరగతులు

అందోల్ జనవరి 21 (వుదయం ప్రతినిధి):

మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డిజిటల్ ప్యానెల్స్ టీవీ తరగతులను అల్లాదుర్గం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజంలో గౌరవము పెరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ తరగతులను నిర్వహించడం విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్య